## మూడు గంటలతో మూల కూడా పారదు



తెలంగాణ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంతో గత 10 సంవత్సరాలుగా మంచిగా బతుకుతున్నం. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో లబ్ధి కోసం ఏవో మాయమాటలు చెబుతున్నరు. తెలంగాణలో రైతాంగం 3హెచ్పీ, 5 హెచ్పీ మోటర్లు వాడుతరు. అంతేకాని 10 హెచ్పీ మోటర్లు వాడారు. మూడు గంటల కరెంట్‌తో మూల కూడా పారదు. రేవంత్ రెడ్డి వ్యవసాయం మీద కనీస అవగాహన లేక మాట్లాడుతున్నడు. 10హెచ్పీ మోటర్ వాడితే అసలు ట్రాన్స్‌ఫార్మర్ ఉంటద. రైతులు బాగుపడడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేనట్టుంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తాం. రైతులకు రోజంతా కరెంటిస్తున్న ఈ ప్రభుత్వాన్నే గెలిపించుకుంట. మంచిగ పంటలు పండించుకుంటం.

**-ఎదురుగట్ల సురేశ్, రైతు, పారువెల్ల (గన్నేరువరం)**

## కాంగ్రెసోళ్లు ఎవుసం పాడుచేస్తరు



బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో ఆనందంగా వ్యవసాయం చేసుకుంటున్నం. ఉదయం పొలం వద్దకి వచ్చి బోరు మోటర్ ఆన్ చేసి, సాయంత్రం ఇంటికి వెళ్లేటప్పుడు మోటర్ బంద్ చేస్తున్నం. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వ్యవసాయంపై అర్థంపర్థం లేకుండా మాట్లాడుతున్నరు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ సరిపోతుంది అనడం వారి అవివేకం. పొలాల వద్ద 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లనే వాడుతరు. 10 హెచ్‌పీ మోటర్‌తో రైతుకు ఖర్చు ఎక్కువ అవ్వడమే కాకుండా బోర్లు ఎండిపోవుడు ఖాయం. ఈ మోటర్లను బిగించి రైతులందరూ ఒకేసారి బోర్లు ఆన్‌చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలి పోతాయి. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పాడైంది. కరెంట్ ఎప్పుడు వచ్చేదో, ఎప్పుడు పోయేదో తెలువకపోతుండె. కాంగ్రెస్ హయాంలో రాత్రిపూట కరెంట్‌తో అనేక ఇబ్బందులు పడ్డం. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఎప్పటికైనా బీఆర్ఎస్‌కు యావత్ రైతుల సంపూర్ణ మద్దతు.

**-పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు, పెద్దపాపయ్యపల్లి గ్రామం (హుజూరాబాద్‌టౌన్)**

## రైతులు ఆగమైతరు



కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలతో అవస్థలు పడ్డాం. అప్పుడు ఎకరం, రెండు ఎకరాలు పారుడే కష్టంగా ఉండేది. ఇప్పుడు 24 గంటల కరెంట్‌తో మంచిగా వ్యవసాయం చేస్తున్నం.10 హెచ్‌పీ మోటార్లకు ఖర్చు ఎక్కువ అవుతది. బోర్లు ఎండిపోయే పరిస్థితి ఉంటుంది. కాంగ్రెస్ నాయకుల మాటలు సరైనవి కావు. 3 గంటల కరెంట్‌తో కష్టాలు మళ్లీ మొదలైతయ్. రైతులందరూ ఇబ్బంది పడి ఆగం అయితరు.

**-శ్రీనివాస్, రైతు, మన్నెంపల్లి (తిమ్మాపూర్ రూరల్)**

# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# మూడు గంటలిస్తే మునుగుడే..

- మూల కూడా పారదు
- రాత్రంతా పొలాలకాడ పడిగాపులే..
- 10 హెచ్‌పీ పెట్టే స్థోమత మాకు ఉంటదా?
- కాంగ్రెసోళ్లను నమ్మితే ఆగమైతం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

కరీంనగర్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ చెబుతున్నట్లు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు ఎలా సరిపోతుందని, పొలం మడిలో మూల కూడా పారదని జిల్లా రైతులు మండిపడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోసం అనేక కష్టాలు పడ్డామని, తప్పిపోయి కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే చీకటి రోజులు పునరావృతం అవుతాయనే చర్చ జరుగుతోంది. అధికారంలోకి రాకముందే కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలు అని చేస్తున్న ప్రచారాన్ని రైతులు తీవ్రంగా ఖండిస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్వయంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. గతంలో మాదిరి రాత్రి కరెంట్ ఇవ్వడం వల్ల పొలాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వస్తుందని, గతంలో తమ అనుభవాలను ఏకరువు పెడుతున్నారు. దొంగ రాత్రి కరెంట్ ఇచ్చి ఎందరో రైతుల ఉసురు పోసుకున్న కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చేయాలని స్పష్టం చేస్తున్నారు. బీజేపీ కూడా తెలంగాణ రైతులకు అన్యాయం చేసిందని రైతులు ఆక్షేపిస్తున్నారు. కేసీఆర్ లేకుంటే తమ మోటర్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేసేవారని, గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మోటర్లకు మీటర్లు పెట్టనివ్వని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా రైతులు గుర్తు చేసుకుంటున్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

కాంగ్రెస్ ఓటేస్తే మాకు కట్టాలు తప్పవని అర్థమైంది. రైతుల గురించి పట్టించుకోనోళ్లకు ఓట డిగే అర్హత లేదు. గిప్పుడు కేసీఆర్ సారు చేసిన పనులతో మేమంతా మంచిగా బతుకుతున్నం. కాలు అడ్డం పెడితే మడి పారే నీళ్లు ఇచ్చిండు.



ఎప్పుడంటేగప్పుడే బాయికాడికి పోయి నీళ్లు పెట్టుకునేందుకు రోజంతా కరెంటు ఇచ్చిండు. గివన్నీ ఇచ్చిన కేసీఆర్ సారుకు కాకుండా మీకెట్లా ఓటు వేసుడేలేదు. మళ్లా మీరచ్చి మమ్మల్ని ఆగం చేస్తామని తెలిసీకూడా దగ్గరికి ఎట్లా రానిస్తం. రేవంత్ బుద్ధిలేదు. ఒకవేళ ఉంటే ఎవుసానికి మూడుగంటల కరెంటు ముచ్చట ఎందుకు అంటడు. మేం కొట్టే దెబ్బకు ఎలచ్చన్లో కాంగ్రెసోళ్లకు దిమ్మతిరుగుతది.

**-గూడూరి సత్యనారాయణ రెడ్డి, రైతు, ఇప్పల్‌నర్సింగాపూర్(హుజూరాబాద్)**

## నాటి గోసలు ఇంకా మర్చిపోలె..

కాంగ్రెస్ పాలనలో రాత్రిళ్లు పొలాలకు నీరు పెట్టడానికి పోయి అక్కడే పడుకునే వాళ్లం. అప్పడప్పుడు వచ్చే కరెంటుతో ఒకటి రెండు మళ్లు తడిచేవి. మిగిలిన పంట నీళ్లు లేక ఎండిపోయేది.



ఇప్పుడు బావులు, బోర్లలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. రెండు పంటలు పండిస్తున్నం. 24 గంటల కరెంటు ఉంటుంది. గతంలో వర్షాధార పంటలు వేసే వాళ్లం. ఇప్పుడు 24 గంటల కరెంటుతో పంటలు పండించుకుంటున్నం. కాంగ్రెస్ వాళ్లు చెప్పే మాటలు వినం. బీఆర్ఎస్‌కు ఓటేస్తాం.

**- దొడ్ల ఆదిరెడ్డి, పెద్దమ్మ పల్లె, రేకొండ (చిగురుమామిడి)**

## మా బతుకులు పొలంలోనే తెల్లారుతయ్

ఎవుసానికి మూడు గంటల కరెంటు ఇస్తే ఇగ మా బతుకులు పొలంలోనే తెల్లారుతయ్.



ఎప్పుడు కరంట స్తదో, ఎప్పుడు పోతదో తెల్వక బాయి కాడనే కావలి ఉండాలే. కాంగ్రెసొల్లు ఎవుసం గురించి మాట్లాడితే, గిట్లనే ఉంటది. కరెంటు తక్కువ టైం వస్తే 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాల్నని కాంగ్రెసొల్లు చెబుతండ్రు. ఇప్పుడున్న మోటర్లతో బోర్లు, బాయిల నుంచి నీళ్లు వస్తన్నయి కదా. కొత్తగా మోటర్లు కొంటే పైసలెక్కన్నుంచి తేవాలే. ఎటుజేసి రైతులనే ముంచాలని కాంగ్రెస్ సూత్తన్నట్లు వాళ్లు మాట్లాడే మాటలను వట్టి అర్థమైతంది. ఏడెనిమిదేళ్ల నుంచి కరంటు మంచిగుంటంది. నీళ్లు మంచిగత్తన్నయ్. పంటలు సక్కగ పండుతన్నయి. మళ్ల కాంగ్రెసత్తే ఎనుకటి కథ మొదటి కత్తదని, అసొంటప్పుడు కాంగ్రెస్‌కు ఎందుకోట్లెయ్యాలే.

**-రాజిరెడ్డి, రైతు, బొమ్మకల్ (కలెక్టరేట్)**

## సోయిదప్పి మాట్లాడుతున్నరు..



రేవంత్ రెడ్డి చెప్పినట్లు మూడు గంటల కరెంటు అయితే రైతులు నిండా మునగక తప్పదు. సోయి ఉండి మాట్లాడుతున్నాడో... సోయిదప్పి మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. టెన్ హెచ్పీ మోటర్లు అంటే అయ్యే పని కాదు. రైతులను దగా చేస్తున్రు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇట్లనే చేసింది. 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మం. ఆనాడు పెట్టిన అరగోసను రైతులెవరు మరువలేదు.

**- గిట్ల తిరుపతిరెడ్డి, రైతు, రామంచ (చిగురుమామిడి)**



## పది గుంటలు కూడా పారది

కాంగ్రెస్ నాయకులకు ఎవుసం గురించి ఏమి తెలువదు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందని అంటే ఎట్లా ?. 3గంటల కరెంట్‌తో 10 గుంటలు కూడా పారది. పారిన మడే పారుతది. పారని మడులు ఇగ ఎండి పోవుడే. ఇంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వంల కరెంట్ ఎప్పుడు వత్తదో, ఎప్పుడు పోతదో తెలువక పోతుంటే రాత్రిళ్లు పొలాల కాడా జాగారం చేసినం. కేసీఆర్ సారు వచ్చిన తర్వాత కరెంట్ మంచిగ ఉంటంది. రాత్రులల్ల పొలాల వద్దకు పోయే బాధ తప్పింది. బాయిలల్ల పుష్కలంగా నీళ్లు ఉంటున్నాయి. కరెంట్ పోతలేదు. ఒక్క మడి కూడా ఇడిసిపెట్టకుండా పంటలు ఎత్తున్నాం. రైతులు కష్టాలు తెలిసిన కేసీఆర్ సారే మళ్లీ రావాలే.

**-పొలగాని ఐలయ్య, రైతు, శ్రీనివాస్‌నగర్(మానకొండూర్)**

## గా కరంటేం సరిపోద్ది



వ్యవసాయం గురించి కాంగ్రెసోళ్లకేంతెలుస్తది. ఎవుసానికి మూడు గంటల కరంటేం సరిపోతది. ఆపార్టీ వాళ్లు చెబుతున్నట్టు టెన్ హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే బావుల్లో నీళ్లు అడుగంటిపోయే ప్రమాదం ఉంది. ఆ మోటర్లు కాలిపోతే మాపై అదనంగా ఆర్థికంగా భారం పడుతది. అసలు మోటర్లకు మీటర్లు ఎందుకు పెట్టాలి. కరెంటు మోటర్లకు మీటర్లు పెట్టాలంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చినా రైతుల మేలు కోరే సీఎం కేసీఆర్ అందుకు అంగీకరించలేదు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకుంటున్నం. సంతోషంగా బతుకుతున్నం. రైతులను మళ్లీ గోస పెట్టాలని కాంగ్రెస్ చూస్తున్నట్టుంది. అసలు ఆపార్టీ వచ్చేది లేదు. సచ్చేది లేదు. రైతులమంతా బీఆర్ఎస్‌కే ఓటేస్తం. సర్కారును కాపాడుకుంటం.

**- చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, రైతు, ఎక్లాస్‌పూర్(సైదాపూర్)**

## టెన్ హెచ్‌పీ మోటర్లకు ట్రాన్స్‌ఫార్మర్లు ఆగుతాయా?

కాంగ్రెసోల్లు చెప్పినట్టు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకొంటే కరెంట్ వినియోగం పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు ఆగుతాయా. ఒకవేళ మోటర్లు కాలిపోతే కాంగ్రెస్ నాయకులు కొనిస్తారా? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇస్తున్న 24 గంటల కరెంటుతో వ్యవసాయం మంచిగా చేసుకుంటున్నం. అంతే కాక 10 హెచ్‌పీ మోటర్ కొనాలంటే లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుంది. ఆ మోటర్లతో నీటిని తోడితే ఒక్కసారిగా భూమిలోని నీళ్లు ఖాళీ అయితయ్. మళ్లీ ఊరడానికి చాలా సమయం పడుతుంది. అప్పటి వరకు పంటలు ఎండిపోయి నష్టపోవాల్సి వస్తుంది. రేవంత్ రెడ్డికి వ్యవసాయ మీద అసలు అవగాహన లేదు. ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నడు. రైతులు ఎప్పటినుంచో మూడు లేదా నాలుగు హెచ్‌పీ మోటర్లే వాడుతున్నరు. ఇప్పుడు లేనిపోని మాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్నరు. అయినా కాంగ్రెసోళ్లను నమ్మం. కరెంట్, నీళ్లు ఇచ్చి ఎంతో మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుంటం.

**- ఎల్కతుర్తి సాయికిరణ్, రైతు, కొత్తపల్లి(తిమ్మాపూర్ రూరల్)**

